# SRI MEHER GITHA



by

**Chaganty Subba Rao**

Retd Asst. Lecturer, ~~Accounts Training School,~~

~~Guntur, A. P.~~

Dwarakanagar Kakinada-3
Andhra Pradesh

*Issued in Commemoration of the*

## 75th Birthday

of

## AVATAR MEHER BABA

on 25-2-1969

Third Edition ]

ACC No. A009186

CALL No. ~~[illegible]~~

# AVATAR MEHER BABA



అవతార్ మెహెర్ బాబా

1-701954

# MEHER GITHA

## 1. I My Self Am Baba Himself

I am the bee and He the flower,
I am the flower and He the bower,
I am the servant and He the master,
I am the sheep and He the pastor,

2. I am the brook and He the Ocean,
I am the stone and He the mountain,
I am the son and He the father,
I am the child and He the mother.

3. I am the cart and He the driver,
I am the instrument and He the doer,
There is between us not a gulf,
I myself am Baba Himself.

ACC No.
CALL No.

## 2. Tell Me Oh!

### The Highest of the High

Your celestial embrace I care not
Trample me beneath Your feet; care a jot,
I cannot for long stand in queue
For Your love; but I shall become You;

2. Time space and distance cannot me bind
Though I to You am a new find;
I am chakora bird and You the Moon,
I await Your ray of grace for a boon.

3. Let eyes shed tears hearing Your Name,
Let hairs stand on end counting Your fame,
Let tears choke the throat seeing Your form,
Let body be lost realising Your charm.

4; You steal my heart though not the thief;
You control my mind though not the chief
I know not fully I love You why,
Tell me Oh! the Highest of the High!

## 3. An appeal to Baba

Silence adorns You as ornament
Like Moon and stars the firmament;
You are the silent teacher of the heart,
Nobody really knows Your art.

2 What if You don't speak when Your views
Circulate the world and collect their dues ?
Silence is revered through the ages
And is adopted by the sages.

3. Your silence is self-imposed;
Not a moment have You paused
To tell us that You are the Avatar
Thereby we knew what You are

4. If the breaking of Your silence
Is the end to Your body-existance,
Break not at any time Your silence,
Please spare Your body for Your youngones,

5. Manifestation—it is already there,
Glorification—it is everywhere;
Do not think of breaking silence,
Please spare Your body for young ones.

## 4. The Silent Teacher

You know me since many a birth,
I am still in my childish mirth ;
You wish to lift and level my soul,
But I know not my own goal.

2. I ask You "Father! give me my share
Of property You spend without care",
Why do You smile all the while ?
You can no longer use Your guile !

3. Yes, I have right to sit on Your lap,
Why fall on Your feet and weep ?
I possess all Your properties
Why then ask You the keys ?

4. Silently You teach me without preach;
I am perfectly now Your catch;
You make me know I am entity
And at the same time non-entity,

5. I always ask You "I am What?"
You always say "You are That,"
I am now learning A-B-C-D:
You make me even for M. A. ready.

## 5. My Prayer

"What is speciality with Baba?" some ask,
Of course it is a difficult task
To define Baba—only the Masts * know
Baba's nature—and to them I bow.

2. The past I do not know;
To the future I do not go:
We are living in Avataric age
Let us not turn over the page.

3. Vadas and Shastras were not able
To define Him; He is indefinable;
He is the cow and we the calves,
No use describing him in halves.

4. I cry now at the top of my voice
Because for me there is no choice,
"Let me live Baba—conscious
Let me die Baba—conscious."

5. If Baba does not my prayer hear
Let me make it to Him clear,
I will shake His gates and His peace
And really take charge of His keys.

---

* God-intoxicated persons.

## 6. The art of Baba

Your love is really unbounden
Like the ocean—I can not pen;
Your Grace all limits overflows.
Like the river in spate—the 'mast' knows

2. The ocean is ink; the Kalpa tree
Is pen; and the earth, paper quality
Godedss Sharada writes day and night
Your love is undefined; see her plight.

3 I cannot love You as me You
But what of that? I am still new
I imbibe Your qualities one by one
And finally become the Reality one.

4. By yoga can be the mind controlled
And intellect also by practice bold,
Teach me the art of controlling the heart
Merging in You and Becoming Your part.

5. In search of freedom I beeome Your slave
To free me from suffering You make me brave
To face suffering; as You suffer on our part;
The Avatar of the Age! is that Your art ?

## 7. Ways of Baba

When the universal law is broken,
When the earth itself is shaken,
You come down each time to right matters
And everybody Your need caters.

2. Monkeys served You as Rama,
As Krishna, Gopis with You played drama,
What is the special feature now?
Your latest attraction is Your love.

3. In Avatars past sinners You punished,
In the present One sinners You kissed,
You worry and punish sadhus now
Saying always "Give me your love."

4 I ask you "Why should I give You my love?"
You say always "I took a vow
To bequeath my properties to those who give
Their love and are willing in Me to live."

5. Your ways are always vivacious,
Maya is Your wand precious,
You rule universe withont the crown
And endure our lapses without a frown.

## 8. A way Farer

Penance I do not know,
To yoga I do not go,
My heart I do not show,
I am still a way farer.

2. Yourself I do not know,
Myself too ditto,
Why should I make a show ?
I am only a way farer.

3. Love is hard to give
But You want it anyhow,
Still I cannot give it now
As I am a way farer.

4. Every mile stone is the goal
So You always me cajole,
How many miles have I to crawl
As a weary way farer ?

5. You say "You speak nonsense"
But let me tell You once
To give me another chance
Since I am a way farer.

## 9. The touch of Baba

Your separation I bear with care
But I am afraid I cannot bear
Your touch; I may be lost in You
For which in Your court Yourself Issue: sue

2. Methinks some day or other
You will face blame of my mother
As Babajan did of Your mother,
But please do not bother.

3. You win over people by embrace
And destroy ego without trace;
You are not a wali to give
Anything; our desires You remove.

4. Feats of intellect cannot describe
Your touch; may be we Your love imbibe!
Your ways are always marvellous,
But for my demands I always press.

5. Life is always at its best
If it is considered not a test,
Every moment is a Christmas night
Baba—consciousness is alright.

## 10. Renunciation of Baba

On seventh October * You did discard
Your expression through alphabet board
When You really possess nothing
How can You renounce anything ?

2 I am just now knowing Your own art
You express through many a heart,
You no longer require the alphabet board,
This is my view; Oh! my Lord!

3 Your pulse I feel, You never think great,
You are one with us, differences abate,
You teach renunciation by Your deed
Giving Your daaman to follow Your lead.

4 When You have a reader in Eruch
Your wants are reduced very much,
What have You to do with the Board
When You are the Universal Lord!

5. You blessed Arjuna with Githa discourse
And taught him how to renounce ;
Now You renounce the alphabet Board
And give me practical lesson as ward.

---

* 7-10-1954.

## 11. Baba Speaks-I.

"Baba! what is in Your box
Happiness or misery?" There is no hoax.
With love only I you coax.
I carry nothing with me.

2. "The mind is the seat of every feeling,
Suffering is mitigated by suffering
And nothing else, no use maneuvring,
I carry nothing with me.

3. "I always laugh along with you.
I always weep along with you,
I have no feelings too,
I carry nothing with me.

4. "Why suffer as Avatar" don't ask me,
It is only the master key
In me which unlocks the whole mystery.
I carry nothing with me.

5. "Realisation is birth-right.
You will be rid of the transcient night,
Catch my daaman and come out straight,
I carry nothing with me."

## 12. Baba SpeakS-II.

"You did some spade work in my heart
And carried out rubbish on Your cart,
Why do You go away silently
Without any wages; what is Your plea?"

2. "My child! I have been doing this
From time immemorial without wages,
You noticed me only just now,
My wages are nothing short of love.

3. "Even love you don't give regularly,
You always avoid me on plea ;
But I won't leave you prodigal son !
Ere long my spade work will be done.

4. "Don't ask me what will be the future,
It is not at all in my nature
To speak out; just wait and see,
I am preparing YOU for ME.

5. "My grace itself in a moment can
Yourself in you awaken;
But I want to clear your heart,
As I like I play my part".

## 13. Baba Speaks-III.

"You are in me, I cannot see You.
What is the curtain between us two ?"
"The curtain is your own SAMSKARS
Samskars from opaque scars.

2. "Love makes them first translucent,
In course of time transparent;
Live always in optimism,
There is no use in pessimism.

3. "Fault-finding is not in my nature
Because I see in every creature
Myself; by adversities you progress
When samskars become opaque less.

4. "One day you will see yourself
And every living one in Myself
Till then you should play your part
Showing dexterity with all your heart.

5. "I give you prizes—not—material—
But you undergo severe trial;
Behind the curtain is my company,
Myself in due course you will see."

## 14. My Relationship with Baba

To write on You the pen is broken,
To speak on You the tongue is shaken,
To think of You the mind is lame,
To meditate on You the heart is tame.

2. To give You my heart it is withered,
To give You my body it is shattered,
To give You my mind I have no control,
To give You something I cannot feel .

3. To seat You the heart is not vacant,
The mind is worse than a torn tent,
The body is worse, You can't sit there
I have also no chairs to spare.

4. I make You stand and talk to me
Face to face; I do not see
Any need for an interpreter;
We always carry on silent chatter.

5. The same heart throbs in You and me,
The same mind works in You and me,
I feel same pulse in me and you,
You are in me and I am in You.

## 15. Glory of Name

I am fortunate—I become Your client,
I take Your Name though not a saint;
I am one of Mandali, what to care
Your separation I no longer bear

2. "Who enlisted you in Mandali" You ask!
My brothers only did this task
With Your knowledge or not, I don't mind
I an now at rest—they are so kind.

3. Our true relationship I couldn't establish
Though Your Name gives celestial bliss.
Efficacy of Name the saints know.
It is being revealed to me also.

4. Name is more efficacious than You,
I need not sing Its glory anew,
Your Form is deceptive; but Your Name
Is more merciful and has real fame·

5. Name! Your glory Narada sings
All over the three worlds on his strings;
Have compassion and set on my tongue,
Solace to my heart You please do bring.

## 16. A letter to Baba

Poetry flows out in torrent,
I have to swim with current
Jotting down whenever I find time
Without any true care for rhyme.

2. Telugu and Sanskrit were media
Of expression hitherto of idea;
I take up English for Your sake,
Now and then through me You speak

3. Like it or not I write something,
Take it or not I give anything;
Crack it or not my ego there is,
Shake it or not my mind see please.

4. I sometimes speak out as You speak
And sometimes there is a sudden break
Of my feelings; You know me well,
And sometimes in me knowledge spill.

5. Baba! am I writing this
Without Your benevolent Grace?
Baba! am I out of snare
Without your generous care?

## 17. Baba Speaks-IV.

"My child! I spoke in three parts
Enough if you digest these charts;
Read them over and over again
By that you will have immense gain.

2. "You think you are a philosopher,
My boy! it is a misnomer;
You are too young to understand things,
You cannot fly on your own wings.

3. You cannot avoid karma theory,
Karma in due course will you free,
Till then you should play your part
In world dreamy showing your art.

4. "My lad! I inspire every one as you.
All are my children but it is true
That capacities receptive and retentive
Differ; you take whatever I give.

5. "Play your part—I am sakshi—
Put hand in work and heart in Me.
Myself! I can't leave you at any time
For the present you bid adieu."

## 18. My Reply

Beloved Baba! You speak through me,
My doubts are dispelled already,
I try to act as per dictations;
Live always in my conscience.

2. Heaven—You please set aside,
Hell—I am not at all afraid.
What I want is Your Sahavas
I can no longer endure pause.

3. I do not want at any time
Tears—they obscure Your form.
Knowledge—it obscures Your charm,
Solitude—it is not at all firm.

4. The same power You gave Mr. Donkin.
The same power You gave Mr. Stevens,
The same power You gave Bro; Francis,
You give me now to get work done.

5. I am not now on the stage
I cannot write a single page;
Please let me not forget You
With this request I bid adieu.

Telugu language

# శ్రీ మెహెర్గీత

## 1. నేను-బాబా

ఏను మధుపంబునైనచో నీవు పూవు,
ఏను పుష్పంబునైనచో నీవు పాదవు,
ఏను సేవకుడైనచో నీవు సామి,
ఏను గొఱ్ఱెగనైనచో నీవు గొల్ల.

ఏను సెలయేటినైనచో నీవు వవధి,
ఏనొక స్వల్పశిలనైన నీవు గిరివి,
ఏను కుఱ్ఱడనైనచో, నీవు తండ్రి,
ఏను బిడ్డడనైనచో నీవు తల్లి.

ఏను రథముగనైనచో నీవు రథివి,
ఏను పనిముట్టునైనచో నీవు కర్త,
అంతరము లేదు మనకు రవ్వంతయేని
నేనె నీవౌదునోబాబ! నిక్కవముగ.

# 2. ప్రేమ కారణముః

1. కౌగిలించిన నన్ను నీ కాలదన్న
నొక్కటిగ జూచుకొనుచుందునోయి బాబ!
నీదు ప్రేమకై వరుసలో నిలువనోప
నేనె నీవౌదునోబాబ! నిక్కువముగ.

2. కాలమాన పరిస్థితుల్ గడప్పోతి
క్రొత్తయైనను నేను నీకూర్మిగంటి;
చారుతరచకోరము నేను చంద్రుడీవు
ఏను నీరాకకై నిరీక్షించుచుంటి.

3. బాబ! నీనామ ఘనసుధాస్వాదనమున
నశ్రువులు స్రవించుటెన్నడో నమిత ముగను
పులకరింపులతో నిన్ను బొడగనంగ
దేహము మఱచుటెన్నడో దివ్యతేజ!

4. దొంగనీవుకాక దోచితి హృదయంబు
మనసు నిన్ను జేరి మరలిరాదు.
ప్రియముతోడ దెల్పు ప్రేమకు కారణం
బతులప్రేమ దివ్య! పరమపురుష!

# 3. బాబాకొక వినతి

1. ఆకసమునకు తారకలట్లు నీకు
మౌనమే యలంకారము దీనపాప!
మౌనమున హృదిజూపెడు జ్ఞానకాంతి,
నీదు లీలల నెఱుగగా నెవరి తరము?

2. నీదు సందేశమెల్లడ బాదుకొనెను,
మౌనముగ నుండనీవు యేమాత్రమేని
బాధలేదయ్యె జనులకు పరమపురుష!
మౌనమున కెప్పు డుత్తమస్థానమెగద!

3. అవతరించితి నేను దివ్యానుభూతి
ప్రజల కొనగగనని హృదిబలికితీవు;
కాన నీస్థితినెరిగితి నేను దేవ!
మౌనమూనితివను చింతయేనిలేదు.

4. మౌనవిరమణజేసిన బూని దేహ
మును విసర్జించవలసిన పూతచరిత!
మౌనమును వీడకుండుమో దీనపాప!
బిడ్డలమగు మాకొఱకయి ప్రియముతోడ.

5. నీదు చిచ్ఛక్తి యెల్లెడ నిండయుండె
నీదు దివ్యత్వమెల్లెడ బాదుకొనియె
మౌనమును వీడదలపకు మాకొఱకయి
దేహమును వీడకుండుమో దివ్యతేజ!

# 4. సద్గురువు

1. జన్మజన్మలనుండియు సాకుచుంటి
వీవు సనుగాని నిన్నునే నెఱుగనైతి
నిచ్చుటకు సర్వసిద్ధుడ వీవుకాగ
ఆత్మ సుజ్ఞానమును గోరనైతి నేను

2. కర్చుబెట్టుచునుంటివి కలిమి నెల్ల
తండ్రి! నాకు నాభాగంబు త్వరగనిమ్ము
ఎన్నినాళ్లిట్లు గడిపెదు? యేనుమాత్ర
మూఱకొనువాడగాను నాయోరిమిచెడె.

3. ఔను, నీతొడపైనుంత హక్కు కలదు
నాకు, నీకాళ్లపైబడి ప్రాకులాడ
నేల? నీయాస్థి హస్తమందిడితి వీవె
తాళముల దెమ్మ టంచును తగవులేల?

4. మౌనముగ నేర్పుచుంటివి మాని బోధ
నీదు వంటింటికుందేలు నేనయితిని
నీటనో పాలముంచెదో నీవెదిక్కు
వ్యక్తి నవ్యక్తిగూడ నేనని తెలిపితి.

5. "ఎవడనేనౌదు" నంచు నిన్నె నడుగగ
"తత్త్వమసి" యంచు నీవునన్ దగదెలిపితి
ఓనములు దిద్దుచున్న నన్నేమినీవు
పట్టభద్రుని జేసితిపరమపురుష!

## 5. నా ప్రార్ధన

1, శ్రీ మెహేర్బాబ ప్రత్యేక చిత్రమేమ
టంచునడుగగ జెప్పగా నగునెనాకు ?
ప్రేమికులెఱుంగుదురు వాని ప్రేమమెల్ల
అట్టిమహనీయులకునిత్తు నంజలినిదె.

2. గతమెఱుగ శక్తిలేమిని గతమెఱుగను
నాకు భవితవ్య మెఱుగగ ననవసరము
ఉంటి మెల్లర మవతారయుగమునందు
యీపుటం ద్రిప్పివేయకుడీ యనెదను.

3, వేదశాస్త్రాదులెల్లను నీదురూపు
నుగ్గడింపగలేమిచే నూఅకుండె
నీవుగోమాతవగుదువు, నికువత్స
లగుదుమని భావనను జేతునయ్యా దేవ!

4. వేఱుగతిలేమి నెల్గెత్తి వేడుకొనెద
పతితపావనుడగు నిన్ను బాడుకొనెద
నీదుధ్యానమె జీవించి నేను తుదను
నిన్నెజేరంగ గోరెదనిందుతెల్వి.

5. నీవు నాప్రార్థనల్ విని కావకున్న
బలముచే నీదు తలుపులంబగులగొట్టి,
ప్రేమమయుడవు నీవన్నబిరుదుమాపి,
నీకశాంతిని గల్పింతు నిక్కువముగ.

## 6. బాబాలీల

1. నీదుప్రేమంబు హద్దులనెల్లమించె
సంద్రమునుంబోలి గణియింప జాలనేను -
నీకటాక్షంబు హద్దులనెల్ల మీఱ
వరదయందున్న నదివోలె పరమపురుష!

2. సంభ్రమముసిరాయగు కలంబు స్వర్గలోక
కల్పవృక్షంబు, భూమియే కాగితంబు
శారద లిఖించునీప్రేమ సర్వకాల
మైన నీప్రేమ వర్ణనలంతుగ నదు,

3. న్నుప్రేమించు నంతగ నిన్నునేను
ప్రేమతో జూడగాజాల; వింతయేల?
అపుడపుడు నీగుణంబుల నభ్యసించి
ఎప్పటికినైన నీవలెనేనగుదును.

4. యోగశక్తిచేత మనంబు నొంపవచ్చు
సాధనను బుడినియమింప జనునుగాని
హృదయమును నియమించుచు బ్రియముతోడ
నిన్ను జేరంగశక్తిని నీవెయిమ్ము.

5. స్వేచ్ఛగోరుచునైతి నీసేవకుడుగ,
నాదు బాధలందొలగింప నవ్యశక్తి
నిచ్చితివి బాధలనెదుర్ప, నీవుబాధ
మాకొఱకు నొందురీతిని మాన్యచరిత!

# 7. బాబా పద్ధతి

1. ధర్మహానిచేయ ధర్మంబు పెంపొంద,
భూమిభరముచేత భోగులుచుండ,
నీవు కరుణ నవతరింతువు నీమాయ
దాటగలము ప్రేమనాటుకొనగ.

2. ఔర! కపికొల్చె రామావతారము నను,
ప్రేమగోపిక నినుగొల్చె కృష్ణునిగను,
ఇపుడు నినుగొల్చుచున్నార మేముదేవ।
ప్రేమచే మమ్ముగట్టితి వేమనందు!

3. గతయుగములందు దుష్టుల కఠినశిక్ష
పాలుజేసితివిప్పుడు వారిగౌగి
లించుకొంటివి, శిష్టుల మించుబాధ
బెట్టుచుంటివి "నాకిమ్ముప్రేమ" నంచు,

4. "ఏలనాప్రేమనీకు నేనివ్వవలయు?"
ననగ "నెవరుప్రేమంబిత్తు రట్టివారి
కిత్తు నాయాస్తినంతయు నిదియెనాదు
దీక్ష" యని తెల్పితివిగదే దీనపోష!

5. నీనటన లిట్టివని చెప్పనెవరితరము?
మాయనీ మంత్రదండమై పాయకుండు
ఘనకిరీటంబులేక జగతికి పతివి
మంపలింపక సైరింతు మాదుతప్పు,

## 8. బాటసారి

1. జపముచేనెఱుంగ నెఱుంగ దపముకూడ,
యోగము నెఱుంగ నేను నాబాగెఱుగను,
హృదయమును విప్పిచెప్పగా హృదయమేది?
బాటసారిని నేగాదె పరమపురుష!

2. నిన్ను నాపరమేష్ఠిగా నేనెఱుగను,
నన్ను నేనెఱుంగననుచు నెన్ననేల?
ఎఱిగియున్నల్లు నటనల నేలనలుప?
బాటసారిని నేగాదె పరమపురుష!

3. ప్రేమనివ్వగలేనని వేమరునిను
వేడుకొన్నను నీనొప్పవేమనందు?
ప్రేమకొఱకయి నీపట్టు విడువుమయ్య
బాటసారిని నేనౌదు పరమపురుష!

4. అగుపడిన మైలురాయి గమ్యంబటంచు
బుజ్జగింపుదువీ త్రోవపొడుగు నడువ
ఎన్నిమైళ్ళింక నీబాటనే జనవలె?
నలసితిని నేనునడువలేనయ్య బాబ!

5. అర్ధమేలేదు నామాటకనుచు నీవు
పలుకుచుంటివిగాని నాపలుకు వినుము
బాటసారిని నేనౌట పరమపురుష!
కఠినమౌనీపరీక్ష కాగంగగలనె!

## 9. బాబా కౌగిలి

1. నీవిరహమోర్చుచుంటిని నేర్పుమీఱ
కాని నేనోర్వగలనె నీకౌగిలింత?
నినుస్పృశింపగ నినువీడి చనుటకల్ల
సంస్కరింతువు మనసును చక్కబరచి.

2. ఎన్నడోయొకరోజున విన్నదనము
కలుగమాయమ్మ నినుదిట్టు గానిమునుపు
బాబజానునునీతల్లి బాగుగాను
తిట్టదే పాడుచేస్తినా పట్టిననుచు ?

3. ప్రేమ కౌగిలి గ్రుచ్చుచు ప్రియముగొల్పి
మాయహంకారమెల్లను మాయజేసి
కోరికలద్భుతంబు మొదలంట కూర్మిగదుర
లేరు నీవంటిబోధకుల్ లేరులేరు.

4. బుద్ధియెట్లును నీస్పర్శ బొగడలేదు
నీదుప్రేమను వర్ణింప నెవరితరము?
అహహ! నీచేష్టితములెన్న నద్భుతములు
కాని నాకోరికలపట్టు గట్టిపట్టు.

5 నీధుమధురసభరితమ్ము జీవితమ్ము
అర్థముం జేసికొన్నచో నహరహమ్ము
పండుగదినమ్ము నీవుచేపట్టినయెడ,
నీస్పృహంబొందనాశమౌ నిస్పృహయును.

# 10. బాబాయొక్క సన్న్యసము

1. అక్షరఫలకమ్మునువీడి యన్నియూహ
లేర్పడన్ సంజ్ఞజేసెదు నేర్పుమీఱ
కాని నీదనువస్తువేదేనిలేదు
చనునెఫలకమ్ము నీరీతి సన్న్యసింప!

2. నీదులీలల గనుచుంటి నిప్పుడిపుడె
యన్నిహృదయఫలకముల నంటితెలివి
దెచ్చుచుంటివి నీవంటి దిట్టయేడి?
అక్షరఫలకమ్మిక నేలనందుదేవ!

3. నీహృదయ మెఱిగితినేను నీకుగొప్ప
కొద్దియనుభావనలులేవు, కూర్మిమీఱ
చేష్టచే మాకు సన్న్యాస చింతగరపి
చేయి నూతగనిత్తువు చేరదీసి.

4. ఇరుచి నీయూహ దెలియుట నెల్లసంజ్ఞ
లనుచదివి మాకుజెప్పను తనివితీర
అక్షర ఫలకమ్మికనేల నయ్యనీవు
విశ్వనాధుడవైయుండ వేదవేద్య!

5. అర్జునుంగరుణించితి వపుడు గీత
బోధసేయుచు విధులను పూర్తికాగ
అక్షరఫలకమ్మునువీడి శిక్షనిచ్చు
చుంటివిప్పుడు మాకు యశోవిశాల!

# 11. బాబా వాణి I

1. "సౌఖ్యమా దుఃఖమా నీదుసంచిలోన"
"సంచిలో నేమియునులేదు సత్యముగను
ప్రేమచే బుజ్జగించుచు బ్రియముగూర్తు
నేను కొనిపోవునది సున్న నిక్కువముగ.

2, "బంధమోక్షమ్ములవి మనోభావనలగు
అనుభవింపక తీరదాకనక గర్భ
నకును ప్రారబ్ధకర్మంబు నమ్ముబిడ్డ!
నేను కొనిపోవునది సున్న నిక్కువముగ

3. "నేను నీతోడనవ్వుదు, నీవుదుఃఖ
పడగ నేనునుదుఃఖింతు, ప్రజలగాన
నవతరింతును కర్మ నాకనవసరము
నేను కొనిపోవునది సున్న నిక్కువముగ.

4. "భగవదవతారమైయుండ బాధపడగ
నేలనీ" కనబోకు నాలీల తెలియ
నెవరితరమౌను? ననునమ్మి నీవుమనుము
నేను కొనిపోవునది సున్న నిక్కువముగ.

5. "ఆత్మసాక్షాత్కృయే మానవాళిహక్కు
కాళరాత్రిని గడచెదు కలతవీడు,
నన్నువీడక నావెంట నంటినడువు
నేను కొనిపోవునది సున్న నిక్కవముగ"

## 12. బాబావాణి II

1. "నీవు నాహృదయంబున నెమ్మితోడ
గొప్పత్రవ్వుచు బెల్లును కుప్పవోసి
బండిపై గొనిపోయెదు పనికికూలి
గొనకబోయెదవేలనో కొంటెవాడ?"

2. "పట్టి! బహుకాలమయ్యెనీ పనికిజొచ్చి
కూలిలేకనె జేయుదు బోలెడుపని
నన్నుతలతువు, దాసుడనగుదునీకు
ప్రేమయే కూలియౌనాకు వేరుకోర.

3. "ప్రేమనివ్వకయే నీవు వేమరునను
తప్పుకొనజూచుచున్నావు తప్పుకొనగ
వీలులేదింకనాకుజ్జు! ప్రియముతోడ
త్రవ్వశీఘ్రమె పూర్తియౌ త్వరపడకుము.

4. "జరుగబోవు నదేమి యంచడుగకు నను
జోస్యముంజెప్పబోను నాచోద్యముగని
సంతసింతువు నావలె నరిగనిన్ను
దిద్దుచుంటిని చూడుమో ముద్దుబిడ్డ!

5. "నాకటాక్షంబె ఘడియలోనర్మిలి నిను
మెలకువకు తేగలదుగాని తెలివినిచ్చి
నీహృదయము శుభ్రపరచి నేర్పుమీఱ
నాదుపాత్రను నటియింతు నచ్చినటుల"

## 13. బాబావాణి III

1. "నీవు నాలోననుంటివి నిన్నుజూడ
జాల మన మధ్యతేరయేమి? సాక్షివీవు"
"తెరయెనీదగు సంస్కార తిమిరమగును
ఎన్నొజన్మల నార్జించితీవుదాని.

2. "ప్రేమమను వెల్గుదరిజేర విరుగుతిమిర
మిదియెనా ప్రేమసందేశ మెల్లఱకును
సంశయము దరిజేర్పకు సంశయంబె
సర్వనాశంకరకంబగు సత్యమిదియె.

3. "తప్పుపట్టగలేను నాతత్త్వమిదియ
అన్ని భూతంబులందు నేనధివసించి
యుంటిగావున, కష్టాలసోర్వవలయు
సంతసాప్రేమ చూరగొనంగనగును.

4. "ఎన్నటికినైన నాలోననీవు సర్వ
భూతముల జూడగలవింక భీతిమాని
నీపనుల నెరవేర్చుము నిబ్బరముగ
నన్ను సర్వత్ర జూచెడునంతవరకు.

5. "శాశ్వతబహుమానము నిత్తు నీశ్వరుడుగ
కాని నాకఠినపరీక్ష కాగవలయు,
తెరవెనుకనున్నవా రస్సుచరులునాకు,
నన్ను కాలక్రమముచేత నగునుచూడ."

## 14. బాబా — నేను

1. వ్రాయనినుగూర్చి నాకు సిరాయెలేదు
పొగడనిను నాదునాలుక పొడిగసయ్యె
కోర్కెజింతింప మనసును కుంటువడియె
ప్రార్థనము సేయ హృదయంబు పనికిరాదు

2. హృదయమిడబోవ నదియును వ్రీలిపోయె
దేహమివ్వగరాదు సందేహమేల ?
మనసుపైన నాకధికార మనలెలేదు.
లేదు నీకిడువస్తువే లేదు లేదు.

3. హృదయపీఠ మధిష్ఠింప వీలుగాదు
మనసు చిగురులబొంత మోమాటమేల?
దేహమసలే పనికిరాదు తిరిగితిరిగి
వెదకితిని లేదు కూర్చుండ పీటయైన.

4. కాన నినునిలబెట్టియే కమలనయన!
మాటలాడుదునీతోడ, మనకు మధ్య
తర్జుమాచేయువారేల? తమకమడర
మాటలాడుము నాతోడ మౌనముగను.

5. ఆయొక హృదయమై మనలో నదరుచుండె
ఆయొక మనస్సె మనలోన నతికియుండె
ఒక్కనాడయె మనలోన నుండికదలు
నేను నీలోనునుంటి నాలోననీవె.

# 15. నామ మహిమ

1. నేనదృష్టవంతుడనౌదు నీయుగమున
బ్రతుకగంటిని నామమే రక్షనాకు
మండలిని జేరి నీదుకైదండబూని
చేరగలనింక గమ్యంబు శీఘ్రగతిని.

2. నీయభిమతంబు పైననో నీయనుమతి
గోరకే నన్ను మండలివారుజేర్చి
నారో, నాకేమి? మండలిజేరి నేను
సౌఖ్యమునుగంటి సోదరుల్ సదయులగుట.

3. మన నిజంబగు బంధుత్వమరయుశక్తి
లేదు, నాకిక సంసారమీదుశక్తి
నామమే యిచ్చునంచును నమ్మియుంటి
నామ మాహాత్మ్యమెఱుక సన్మానులకును.

4. నామమే నిన్నుమించెడి నవ్యశక్తి
గలది, నామము బొగడంగగలనె నేను?
నిన్నుమించును దయయందు నీదునామ
మనుచు నామమున్ దలతునన్ మనుచుకొఱకు.

5. నామమా! నిన్ను వీణపైనారదుండు
పాడుచును మూడులోకముల్ వేడుకలర
సంచరించును నాపైని జాలిగలిగి
నాట్యమున్ జేయగోఱెద నాల్కపైని.

## 16. బాబాకొక లేఖ

1. నీదునామము జపియింప నియతితోడ
సరస పదయుతపద్యముల్ జాళువారె;
ప్రాసయతి నియమములకై ప్రాకులాడ
కేనువ్రాసితి నీవు తోపించినంత.

2. సంస్కృతాంధ్రంబులందున సత్కవిత్వ
మల్లుదయయును నీదయవల్లగలిగె
నీవెయిచ్చిన శక్తితో నిన్నుబొగడు
చుంటినాహృదయమున నీవుండిపలుక.

3. మెచ్చెదో మెచ్చవోయంచు మెప్పుకొఱకు
ప్రాకులాడుచు నీపయివ్రాయలేదు;
నాయహంకార దుర్మనోనాశములను
గోరినినుబాడెదను జగద్గురువువగుట.

4. పలుకుదును నేనెనీవొచు భావ్యముగను
నప్పుడప్పుడు, కానినీవప్పుడపుడు
నన్నువిడనాడ వెంటనే ఖిన్నుడగుదు,
వెంటనేబుజ్జగింతువు ప్రియముతోడ.

5. నీకటాక్షంబులేక నేనిట్లువ్రాయ
గలనె తెలుపుము నీప్రేమకలిమి లేక?
నీయభయహస్త సంసర్గ నిరతిలేక
పాశదూరుడ నౌదునే పరమపురుష!

## 17. బాబావాణి IV

1. "బిడ్డ! నేమాటలాడితి ప్రియముతోడ
ఇంతమాత్రమెచాలును వింతపడకు,
తీక్ష్ణముగనీవు నిద్దాని తిరిగితిరిగి
చదువుచుండుముదాననౌ నకలశుభము.

2. "నీవు వేదాంతివంచ్చును నీల్గబోకు
కుఱ్ఱ! జ్ఞాని నేన్నంచును వెఱ్ఱిపడకు,
నీవు నీస్థితినెఱుగవు నిక్కమిదియె
రెక్కవిడని విహంగంబురీతి నుంటి

3. "కర్మమార్గమునంబోవ కలతయేల?
కర్మకాలక్రమముచేత కలుషమెడపి
నన్ను జేర్చును, నీపాత్ర నటనసలుప
వలయునంతవఱకు నీవువిలసితముగ.

4. "పట్టి! యంవపనుత్రేజ పరతునేను
అందరును నాకు బిడ్డలేయగుదురుగద
కాని గ్రహణధారణశక్తి గలుగునీకు
తేటపరచితి నెల్లఅదిద్దగోరి.

5. "సాక్షినేనౌదు, నాయాటసాగుచుండ
నను హృదయమందు దలచుచు పనులచేత
జేయనావాడవౌదువు చింతయేల?
సెలవుగొనుమింక నినువీడుతలపులేదు"

## 18. నా సమాధానము

1. తండ్రి! నాలోన నీవుండి తథ్యమెఱుగ
జేసితివి సంశయంబులు చెదరిపోయె;
నీవు చెప్పినరీతిగా నేనుచేయ
యత్నమొనరింతు; ననువీడకయ్యదేవ!

2. స్వర్గమునుగోఱ, భయపడనరకమునకు,
నీకటాక్షంబునేగోరి నినుగొలిచెద,
నీదు సహవాసభాగ్యమే నేనుగోరి
యుంటినిక జాగుసేయంగనోర్వజాల.

3. బాష్పములగోర, నవిమాటుపరచునిన్ను,
జ్ఞానమునుగోర నీలీలగనగజాల,
ఒంటరిగనుండగోర నీజంటబాయ
నేర్తునే నేను నినుబాసి నిలువగలనె?

4. ఎట్టిశక్తిని డాంకినుకిచ్చియుంటి
వెట్టిశక్తిని స్టీవెన్సుకిచ్చియుంటి
వెట్టిశక్తిని, బ్రాబజాన్కిచ్చియుంటి
వట్టిశక్తిని నాకిడ వ్రాస్తిదీని.

5. హృదయవేదిక నీలేమివ్రీలిపోయె,
ఒక్కపుటయైన వ్రాయనేనోపలేను,
నినుమరువకుండు శక్తినినీవెయిచ్చి
నిలువబెట్టుమనుచుమ్రొక్కి సెలవుగొనెద.

MEHERABAD LIBRARY
No. 00986.
P.O. MEHE... AGAR

your poems well express
what you ardently seek.

(Sd) Adi-K-Irani.

I enjoyed much reading the
lovely poems to Beloved Baba
and will share with other
lovers of Baba-group.

(Sd) Mrs.
Ella Winterfeldt
New York.

TRIVENI ART PRINTERS
Governorpet Centre
VIJAYAWADA-2

A00986 Presented by
Bro. Dr. Dhanapathy Rao
Kakinada